# గాంధీగారి కర్ర



ఆ చిన్న పట్నానికి ఒక చివర ఒక మూడు రోడ్ల కూడలిలో నడుస్తున్నట్లుగా ఉండే గాంధీగారి నిలువెత్తు విగ్రహం ఒకటి ఉంది. మరి ఏ ఆకతాయి రాయి విసిరాడో కాని గాంధీగారి కన్ను ఒకటి పోయింది. చేతిలోని సిమెంటు కర్ర కూడా విరిగి ముక్కలై పోవడంతో ఆ ప్రాంతంలోనే ఉండే స్వాములు ఒక చేతికర్ర అమర్చి గాంధీగారి యెడ తన కున్న భక్తిని చాటుకున్నాడు. ఆ కర్ర గాంధీ గారు హింసమీదా, అసత్యంమీదా, అధర్మంమీదా సాగించిన ధర్మ యుద్ధానికి చిహ్నమనీ, ప్రతివారూ ఆయునలా వాటి మీద ధ్వజం ఎత్తాలని ఆ కర్ర ఉపదేశిస్తూంటుందనీ అతగాడి నమ్మకం.

ఆ చుట్టుపక్కల వీధిలైట్లు చాలానే ఉన్నా, గాంధీగారి విగ్రహం దగ్గర ఉన్న లైటుమాత్రమే వెలుగుతూంటుంది. అందుచేత ఆ ప్రాంతపు ఇళ్ళూ, వాకిళ్ళూ లేని పక్షులు అన్నీ అక్కడికి వస్తూం టాయి రాత్రులు.

కూడలికి కొంచెం ఎగువను కౌన్సిలర్ రామయ్య నాయుడుగారి రెండంతస్తుల భవనం ఉంది. ఆ భవనానికి లేని హంగుకాని, సదుపాయంకాని లేదు.

కొంచెం దిగువను సగం కూలిన, మూడు వంతులు కూలిన పాకలూ, పాకల్లాంటి పందిళ్ళూ, చుట్టు గుడెసెలూ చాలా ఉన్నాయి. వాటిలో గాంధీగారి విగ్రహానికి దగ్గరలో ఉన్న పాకలో ఒకే రకం పక్షుల్లాంటి ఒక నలుగురు ఉంటున్నారు.

గాంధీగారి చేతి కర్ర అమర్చిన స్వాములు ఆ నలుగురులో ఒకడు. అతడు కాషాయ వస్త్రాలు ధరిస్తూ, దైవ చింతనలో, భిక్షాటనతో కాలం వెళ్ళబుచ్చుతూన్న అరవై ఏళ్ళ వృద్ధుడు. ఒకప్పుడు గాంధీగారి పిలుపు నందుకుని స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నా, కాల ప్రభావాన భిక్షగాడుగా దిగజారక తప్పలేదు. అయినా, నలుగురూ చల్లగా ఉండాలి,

సింహప్రసాద్

నలుగురికీ చేతనైనంత సాయం చెయ్యాలి అన్న తపన అతనిలో చల్లారలేదు. సత్యాహింసలమీదా, గాంధీ పథం మీదా నమ్మకం కించిత్తు కూడా సడలలేదు.

ఆ గూటిలోని రెండవ వాడు జోగులు. పెద్ద మనుషులకూ, చిన్న మానవులకూ కూడా ఆడ వాళ్ళను తార్చే బ్రోకర్‌గాడు.

మూడవ వాడు సింహాచలం. జేబు దొంగగా స్థిర పడ్డవాడు. ప్రస్తుతం జెయిల్లో ఉన్నాడు.

నాలుగవ వక్తి పేరు నాంచారి. ఒక మగవాడి మోసానికీ, నలుగురు మగవాళ్ళ అన్యాయానికీ బలి అయి, వేశ్యగా రక్తమాంసా లమ్ముకు నమ్ముకుని నలభై ఏళ్ళకే అరవై ఏళ్ళదై పుట్టెడు రోగాలతో జీవచ్ఛవంలా బ్రతుకును ఈడుస్తూంది.

* * * *

నిశి నల్లని కేశాల చిక్కుల్లో ఆ వూరు చిక్కుకుని మూడు గంటలు కావస్తూంది.

పీకమొయ్యా తాగి లొల్లాయి పదాలు పాడు

కుంటూ వచ్చిన సింహాచలం గాంధీగారి విగ్రహాన్ని చూసి, "ఛ! తప్పు, తప్పు" అనుకుంటూ నోటి మీద వేలు ఉంచుకుని బుద్ధిమంతుడులా గాంధీగారిని దాటేసి మళ్ళీ ఆ దోరణిలో పడిపోయాడు.

"సింహాచెలం వచ్చేత్తన్నాడు." వెర్రిగా అరిచింది నాంచారి, అతణ్ణి చూసి.

గోడకు ఆనడం చేసిన అద్దం ముక్కలోకి చూస్తూ తల దువ్వుకుంటున్న జోగులు—"ఏటీ? మనోడి టైమప్పుడే అయిపోనాదా?" అంటూ పాక గుమ్మంలోకి వచ్చి, "ఓరోరి, సింహాచలం! ఏప్పుడే మావాగారింటి కాడ్నుం చొచ్చేత్తన్నావ్" అంటూ పలకరించాడు ఆశ్చర్యంగా, ఒక్క పక్క ఆనందపడుతూనే.

"పొద్దుటేల వదిలేసినారు, గురూ. తిన్నగా సారాకొట్టుకాడి కెళ్ళి అమ్మోరుతం పట్టించేసినాను. నన్నడిగితే, గురూ—జెయిల్లో కూడెట్టకపోయినా సరే, పులుసు మానేసినా సరే గాని రోజూ గుక్కెడు సారా నీళ్ళు పొయ్యాల అంటాను."

"ఇంకక్కడికి సరిపెట్టరా. జెయిల్నించొచ్చేక్నైనా బుద్ధిగా ఉంటా వనుకుంటే అప్పుడే జేబులు కొట్టెయ్యడం, తాగెయ్యడం అయిపోయిం దన్న మాట! ఇక నువ్వు జన్మలో బాగుపడ్తవురా, సింహాచలం!" బాధగా అన్నాడు గోడవార ముసుగేసుకుని పడుకుని ఉన్న స్వాములు.

ఆ మాటలకు సింహాచలం పగలబడి నవ్వితే, జోగులు చిన్నగా నవ్వాడు.

"నువ్వు నిజంగా సావుల్లాటోడివే, సావు లూ. లేపోతే ఆడికి జైలు కెళ్ళడం ఇయ్యాల కొత్తేమిన్నావా? నెల ఆర్నెల్లకీ, మూడ్నెల్లకీ ఎల్తానే ఉన్నాడు, వత్తానే ఉన్నాడు." నాంచారి అంది.

"మన నాంచారి కూడా పెద్ద పెద్ద కబుర్లు సెప్తాంది రోయ్, సింహాచలం." జోగు అన్నాడు.

"నెప్పదేటీ? సీలాటోళ్ళని, నాలాటోళ్ళని వందలూ వేలూ సూసుంటాది. కదేటే, నాంచారీ?" ఆమె ముందు కూర్చుంటూ నవ్వుతూ అన్నాడు సింహాచలం.

"ఎందర్ని సూత్తే ఏం నాబం! ఆళ్ళ కబుర్లకి పెతిసారీ బోల్తాపడి, ఉన్న దార్నుకుని ఇదిగో, ఇప్పుడు విన్నా విన్నా దేవిరించుకుని బతుకుతున్నాను. అద్సరేగాని, పావలా బిళ్ళుంటే ఇయ్యరా, సింహాచెలం. టీ నీళ్ళు తాగుతా."

"హా! నీ యమ్మా! అప్పుడే మొదలెట్టేసినావ్!" [illegible] మా గబుక్కున లేచి నించున్నాడు. మరే మనిపించిందో మళ్ళీ అన్నాడు: "ఇయ్యాల బొత్తిగా బాగోలేదే. చింకిపర్సు దొరికిందే. లేపోతే మీ అందరికీ సారానీళ్ళు పోయించి పోద్నే."

"మీ మావాగారింట్లో సరిగ్గా నిద్దరోయావో, లేదోనని తొంగోరా సింహాచలం. మన డ్యూటీకి ఏళ్ళా పోనాదిగదా? పాసెంజర్లు సూత్తాంటారు. తొ్రవా. వత్తానే, నాంచారీ." జోగు అన్నాడు.

"ఒరే, జోగులూ! సావులు పొద్దుటాలుంచి తలికి పత్తన్నాడు జొరవోసినో. ఏ మందుబిళ్ళన్నా తెప్పిన్నరా. లేపోతే అన్నాయమైపోతాడు."

నాంచారి మాటలకు — "ఇయ్యాలా రేపా అని [illegible] నా కెందుకే మందూ, మాకూ? నీకే.

లొట్టా తీస్కురమ్మని" అన్నాడు స్వాములు, చెమ్మగిల్లిన కళ్ళతో.

"నా వలా పూరిమీదికి పోయి ఆడుక్కుంటాలే. సావులికి మందు బిళ్ళ తేరా, జోగులూ. చచ్చి నీ కడుపున పుడతాగాని."

"తెత్తాన్లేవే." జోగులు వెళ్ళిపోయాడు.

సింహాచలం ఒక పక్క చింకి చాప మీద పడుకుని వెంటనే మొద్దునిద్ర పోయాడు.

వణుకుతూ మూలుగుతూన్న స్వాముల మీద చిరుగుల గుడ్డలో రెండు కప్పి ఇత్తడి గిన్నె తీసుకుని బయటికి నడిచింది నాంచారి ఏదో గొణుక్కుంటూ.

* * *

చెయిర్మన్‌గారికీ, కౌన్సిలర్ రామయ్య నాయుడి గారికీ మధ్య ఉన్న 'సంబంధం' చెడింది. తనకున్న బలం దృష్ట్యా ఏ లెక్కేమి టన్నట్టుగా ఆయన ప్రవర్తిస్తూండటంతో తన తడాఖా చూపించా లనుకొని కొంతమంది కాలేజీ విద్యార్థుల్ని 'పోగుచేసి' గాంధీ విగ్రహం దగ్గర చిన్నసభ పెట్టారు నాయుడు గారు. పదిమంది జనం వచ్చే వరకూ మైకులో రికార్డులు వేయించారు. జనం రాగానే గాంధీ గారి విగ్రహానికి ఒక పెద్ద దండవేసి, తను దండలు వేయించుకుని, ఉపన్యాసం మొదలు పెట్టారు రామయ్య నాయుడుగారు.

---

### అద్దం

ఒక దేశం రాజకీయంగా, నైతికంగా ఏ స్థాయిలో ఉన్నదో తెలిస్తే,ఆ దేశంలో ఆడవారి స్థానం ఏమిటో తెలుస్తుంది.

—మార్టివ్

---

"మహాజనులారా! ఇవాళ మహత్తరమైనటువంటి ఈ సభని ఎందుకు పెట్టారు? ఎందుకు పెట్టాల్సి వచ్చింది? అనటాని మీలో చాలా మంది అనుమాన పడుతూండ వచ్చు. మీ అందరియొక్క అనుమానాల్ని తీర్చాల్సిన బాధ్యత నా మీద ఉంది గనుక, మనం ఎన్నుకున్న నాయకులు చేస్తున్న పనులు మీకు విన్నవించడం మీ రెన్నుకున్న నా బాధ్యత గనుక ఈ సభా ముఖంగా వినవిస్తున్నాను. అయ్యా! మన చైర్మన్‌గారి మధ్య చాలా చాలా దారుణాలు చేస్తున్నారు. ఒక్క మాటలో మనవి చెయ్యాలంటే, ఆయన పచ్చి నియంతగా వ్యవహరిస్తున్నారు. మునిసిపాలిటీకి చెందిన కాంట్రాక్టులన్నీ తన వాళ్ళకే ఇచ్చుకుంటున్నారు. ఇంతకంటే ఘోరం ఏమిటంటే ఇది చేయించాం, అది చేయించాం అని కాగితాలమీద రాసేసి మ్యునిసిపాలిటీ సొమ్ముని, అంటే ప్రజల సొమ్ముని నిలువునా తినేస్తున్నారు. అటు చూడండి, ప్రజలారా, ఒక్క లైటన్నా వెలుగుతోందేమో. ఒక్కరోడ్డన్నా బాగుందేమో, చూడండి. అందుచేత నేను చైర్మన్‌గారికి వ్యతిరేకంగా మహోద్యమం లేవదీయ బోతున్నాను. మన అవినీతి చైర్మన్‌గారిని పదవి నుంచి దించేవరకూ నిద్రపోనని సవినయంగా మనవి చేస్తున్నాను. ఇందుకు మీ అందరి సహకారం నాకు లభిస్తుందని తెలుసు. ఎందుచేతంటే నేను పూజ్య గాంధీజీ శిష్యుణ్ణి. శిష్యపరమాణువుని. వారి అడుగుజాడల్లో నడుస్తూ వారు కలలు కన్న రామరాజ్యాన్ని మన పట్నంలో స్థాపించే వరకూ విశ్రమించనని మరోసారి శపథం చేస్తున్నాను. నా పిలుపు నందుకుని వచ్చిన ఈ యువజనులకి నా కృతజ్ఞత అర్పిస్తూ, మీ సహకారాన్నర్థిస్తూ, చైర్మన్‌గారి దుష్కార్యాలని ఖండిస్తూ ఇంతటితో విరమించుకుంటున్నాను" అంటూ చెయిర్మన్ గారికి వ్యతిరేకంగా కొన్ని నినాదా లిచ్చారు.

యువకులూ, కిరాయిజనం కొందరూ, మామూలు జనం నినాదాలు పలికి, ఆ పైన చప్పట్లు కొట్టారు.

మరి కొందరు మాట్లాడాక సభ ముగిసింది.

అందరూ వెళ్ళిపోయారు కాని, సభికుల్లోని స్వాములూ, నాంచారీ మాత్రం మిగిలిపోయారు.

నాంచారి రామయ్యా నాయుడు గురించే ఆలోచిస్తూంది. పల్లెటూళ్ళో ఉండే తనను ఒకయువకుడు ప్రేమించాననీ, పెళ్ళిచేసుకుంటాననీ ఈ వూరు తీసుకు వచ్చి, లాడ్జిలో ఉంచి, మోజు తీరాక చెప్పా చెయ్యకుండా ఉడాయిస్తే, లాడ్జి అద్దె కట్టమని లాడ్జింగ్ యజమాని పీకలమీద కూర్చున్నప్పుడు పెద్ద మనుషుల్లా వచ్చి తనను చేజిక్కించుకుని, తరవాత బయటికి గెంటేసిన నలుగురులో ఆయన ఒకడు! అలాటి ఆయన ఇవాళో పెద్దమనిషి!

నవ్వువచ్చింది.

"ఎందుకే నాంచారీ, నవ్వుతున్నావు?"

"చెట్టుపేరు చెప్పి కాయ లమ్ముకుంటున్న ఈళ్ళని చూత్తొంటే నవ్వొస్తాంది. ఈళ్ళ పనులు చూత్తొంటే ఏడుపొస్తాంది" అంటూ లేచి వెళ్ళిపోయింది నాంచారి.

స్వాములు మెల్లగా గాంధీగారి దగ్గరికి వెళ్ళాడు. ఆయన మెడలోని చిన్న హారానికి మురిసిపోతూనే—'ఆయన కన్ను పోకుండా ఉంటే ఎంత బాగుండును!' అని ఎంతో బాధపడ్డాడు!

* *

గాంధీ బొమ్మ ముందున్న చప్టా మీద కూర్చుని మ్యునిసిపల్ లైటు వెలుగులో చీట్లపేక ఆడుకుంటున్నారు జోగులూ, సింహాచలం, కబుర్లు చెప్పుకుంటూ. ఇంతలో బూట్ల శబ్దం వినిపించడంతో— "పోలీసునా కొడుకొస్తున్నట్టున్నాడ్రా, దేవుడా!" అంటూ గబుక్కున లేచి సింహాచలం పారిపోబోయాడు కాని, ఇంతలో కానిస్టేబులు హరిశ్చంద్రుడు "రేయ్, సింహాచలంగా! నా కళ్ళ నుంచి తప్పించుకోలేవురోయ్!" అంటూ అరుస్తూ, వగురుస్తూ వూడిపడ్డాడు.

"నన్ను చూసే కదరా ఉడాయిస్తున్నావు?"

"అబ్బే! అదేం కాదు, గురు. నా మీ దొట్టు."

"ఒట్లూ గిట్లూ పోలీపోడి దగ్గిర్రా! రేయ్! అసలు మన ఒప్పందం ఏంట్రా? నువ్వు కొట్టిన డబ్బులో సగం మా డిపార్టుమెంట్ కిచ్చెయ్యాల. అంతేకదా?"

"కదండి, మరి?"

"మరి, నిన్నా మొన్నా ఆ ముక్కెందుకు గుర్తు లేదురా?"

"భలే వారే! ఈ రెండ్రోజుల్నుంచీ బొత్తిగా

జేబులు తగల్లం లేదండి. నెలాఖ్రరోజులు కదండీ ..."

"ఫొల్లు కబుర్లకు లొంగ్రడా ఈ హరిశ్చంద్రుడూ! నిన్నా మొన్నా మన సెంటర్లోనూ, సరస్వతీ హాల్దగ్గరా మువ్వైన్ని పర్సులు కొట్టిందీ, అందులో ఎంతున్నదీ మనకు తెల్దనుకోకు, మరి. పోలీసోళ్ళ ముందు జాతి కుక్కలు బలాదూర్రా! కబుర్లు కట్టేసి మర్యాదగా డబ్బిచ్చెయ్. ఎవరైనా చూస్తే బాగుండదు."

"నిజం, గురూ గారూ. అసలే మయ్యిందంటే, పర్సులు కొట్టిన మాట నిజమేగాని అందులో పైస లేవండి. నెలాఖ్రరోజులు గదండీ? మరంచేత ..."

"నన్నే వెధవ కింద జమకట్టి ఉపన్యాసాలు దంచెయ్యకు, మరి. నేనంటే అల్లాటప్పా వోణ్ణను కుంటున్నావేమో? ఆఁ!" లాఠీ వూపుతూ అన్నాడు.

"అయ బాబోయ్! మీ గురించి తెలకపోవడం ఏటండీ? మీరు నిజంగా సత్య హరిశ్చంద్రుడే గదండీ! కావలిస్తే గాంధీగారి కాళ్ళ మీద చెయ్యేసి మరీ సెబుతాను. అసలా గవర్నమెంటోడికి బుద్ధి లేదు గానీ, లేపోతే మిమ్మల్నెప్పుడో ఏడ్డునీ, ఇనస్పెట్టర్నీ చేసేసును."

"నిజమేరా. నేనెంత రూల్‌గా ఉంటే ఏంరా? నాకింతవరకూ ప్రమోషనివ్వలేదు. ఈ రోజుల్లో చాలా కరక్టుగా ఉంటే లాభం లేదురా. పైసా ఇవ్వాలి. పైరవీ చేయించాలి. తైరు కొట్టాలి. కాకా పట్టాలి. అప్పుడేరా ప్రమోషనైనా, మరోటైనా. అద్సరే— ముందు మన వాటా ఇచ్చేయ్" అంటూనే, ఏం లేదంటూ సింహాచలం గోల పెడుతున్నా వినకుండా అతడి జేబులు వెదికి కాగితాలూ, చిల్లరా కూడా తీసుకుని తన జేబులో వేసేసుకున్నాడు హరిశ్చంద్రుడు.

"ఇంకెప్పుడూ ఇలాటి వన్నెయ్యకు. మనఒప్పందం కాదంటే మళ్ళీ బొక్కలోకి తోసేసా—జాగ్రత్త!" అని ఒక హెచ్చరిక పారేసి, "ఏం రోయ్, జోగులూ! ఈ మధ్య బొత్తిగా కన్పించడం లేదేమిటి? అది సరేగాని — గఫూర్ కంపెనీకి పెద్దాపురం పిట్ట వచ్చిందిట. చాలా బాగుంటుందిట కదురా?" అన్నాడు.

'అప్పుడే మీదాకా వచ్చిందా?' అని మనసులో అనుకుని, "ఇంకా దారో పళ్ళేదు, సారూ. పడగానే చెబుతాను. ఓ చూపు చూస్తారేంటి?" అని జోగు అన్నాడు కళ్ళు చికిలించి నవ్వుతూ.

"అబ్బెబ్బే! నా కెందుకురా! ఇప్పటికే మా ఆవిడ నా నెత్తిమీది వెంట్రుకలన్నీ పీకి పారేసింది. ఇక ఈ సంగతి కూడా తెలిస్తే ఇంకేమన్నా ఉందా?" అని చుట్టూ చూసి, "ఏం లేదురా, మా డీయస్పీ వసాళ్ళే వచ్చే నెలలో. ఆ పిల్ల ఎర్రగా బుర్రగా ఉంటుంది గనుక ఆయనకి ఫలహారంగా పెడితే ప్రమోషన్ ఇస్తాడని పిసరంత ఆశ. అంతే. నేనెంత కరెక్టు మనిషినైనా ఇలాటివి తప్పవు కదురా? ఏమంటావు?" అన్నాడు హరిశ్చంద్రుడు.

"అంతేకదండీ!"

"మరి వస్తా్రనా. మర్చిపోవు కదా?"

"అమ్మమ్మా! తమర్ని మర్చిపోతానా?"

"రేయ్, సింహాచలం! రేపట్నుంచి కరెక్టుగా ఇచ్చెయ్యాలి సుమా? ఈసారిలా చేస్తే మా హెడ్డుకి అగిలిసా —ఏమిటనుకున్నావో?" అంటూ హరిశ్చంద్రుడు వెళ్ళిపోయాక బండబూతులు తిట్టసాగాడు సింహాచలం, ఖాళీ జేబులు చూసుకుని.

గాంధి గారికి ఒంటి కన్నుతోనే అయినా చెడు చూడక తప్పలేదు!

* * * *

స్వాముల్నీ, ఆయన తీసుకువస్తున్న అందమైన అమ్మాయినీ చూసి నోళ్ళు తెరిచారు నాంచారీ, జోగులూను.

"ఈ పిల్ల ఎవరు, సావులూ?" ముందు తేరుకున్న నాంచారి అడిగింది.

"మనలాంటి ఒక అభాగ్యురాలు. రా, అమ్మా, రా. మేము తిండికి పేదవాళ్ళమయినా, నీతిగా బ్రతకలేక పోయినా మాలో కాస్త కూస్త మానవత్వం ఉందమ్మా. రా. ఇది నీ ఇల్లే అనుకో, తల్లీ, ఇక్కడ నీ కే ఆపదా రాదు. సాధ్యమైనంత త్వరలో నిన్ను మీ ఇంటికి చేరుస్తామమ్మా. మా మాట నమ్మ."

స్వాముల ఓదార్పుకు దుఃఖం పొంగివచ్చిందా అమ్మాయికి.

"మీరు మనుషులు కాదండీ—దేవుళ్ళు!" ఆయన గుండె మీద తల పెట్టుకుని బావురుమంది అలివేలు.

"వూరుకో, అమ్మా, వూరుకో. అంతా దైవలీల."

"అద్సరే, సావులూ. ఈ పిల్ల నీ కెక్కడ దొరికిందీ?" గాభరాగా వీథిలోకి చూస్తూ అడిగాడు జోగులు.

---

## తత్త్వం

రెల్లు గడివలె ఆడవారు గాలి ఎటు వీస్తే అటు వంగిపోతారు అయితే, తుఫాను వచ్చినా విరిగి పోవడం, ఒరిగి పోవడం జరగదు

—వాల్టే

---

"మన వూరి కాలవలో పడి ఆత్మహత్య చేసుకో బోతూంటే వారించి తీసుకొచ్చా్రనా."

"తిన్నగా అల్లింటికి తీసు కెళ్ళక ఈడ కెందుకు తెచ్చినవ్, సావులూ! అసలే మాయదారి కాలం గదా." నాంచారి అంది.

"అమ్మాయ్! నీది పెద్దాపురం కదూ?" జోగు అడిగాడు.

పగ పట్టి వెంటాడుతూన్న పామును చూసినట్టు ఉలిక్కి పడి చూసి తల వూపింది, భయంతో కంపించి పోతూ.

"ఈ అమ్మాయి నీకు తెలుసా, జోగులూ?"

స్వాముల ప్రశ్నకు జోగులు నుదురు కొట్టుకుని అన్నాడు: "చంపేశావ్, సావులూ. ఈ పిల్ల నేవడో గఫూర్ కంపెనీ కమ్మేశాళ్ళే, అక్కడ్నుంచి తప్పించు కున్నట్టుంది. ఆ గఫూర్‌గాడసలే పరమ కర్కోటకుడు. వాడూ, వాడి మనుషులూ ఈ పిల్ల కోసం గాలిస్తుంటారు. మన దగ్గరుందని తెలిస్తే ఇంకేమన్నా ఉందా?"

"ఓరి దేవుడోయ్! ఇప్పు డెలాగా? మన పాకకి గుమ్మాలూ లేవు, తలుపులూ లేవాయె. ఏటి సెయ్యడం, సావులూ?" భయంగా అంది నాంచారి.

"అన్నిటికీ ఆ భగవంతుడే ఉన్నాడు. ఈ అమ్మాయిని క్షేమంగా ఇంటికి చేర్చే మార్గం ఆయన చూపకపోడు." కళ్ళు మూసుకుని, చేతులు జోడించి దేవుణ్ణి స్మరిస్తూ అన్నాడు స్వాములు.

ఏదో ఆలోచిస్తూ బయటికి నడిచాడు జోగులు.

రామయ్య నాయుడు ప్రతిపక్షంలో చేతులు కలపడమేకాక, కాలేజీ కుర్రవాళ్ళను ఆకట్టుకుని తనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తుండడం వల్ల వ్యవహారం ఇబ్బందిగా, తలనొప్పిగా తయారయింది ఛైర్మన్ గారికి. ఈ గొడవ నింతటితో తుంచెయ్యాలనే ఉద్దేశంతో వెంటనే ఛైర్మన్‌గారు రామయ్య నాయుడుతో రాజీ పడి పోయారు. అతడికి ఒక పెద్ద కాంట్రాక్టు ఇప్పిస్తానని వాగ్దానం చెయ్యడమే కాక, టి. బి. లో ఒక మంచి పార్టీ కూడా ఏర్పాటు చేశాడు.

రామయ్య నాయుడుగారు కాస్త రసికుడని ముందే తెలుసు కనక 'కొత్త సరుకు' ను 'చూడ'మని తన అనుచరుడి నాదేశించారు ఛైర్మన్‌గారు. అతడా పనిని జోగులుకు అప్పజెప్పడంతో అతడన్ని కంపెనీలకూ తిరిగి, నిరాశ పడి కాళ్ళీడ్చుకుంటూ గూటికి చేరాడు.

"ఏంటి, జోగులూ, దివాలా తీసినట్టుండావు? ఏంటి కతా?" నాంచారి అడిగింది.

అలివేలూ, సింహాచలం కూడా చూపులతోనే ప్రశ్నించారు.

"ఏం లేదే. మన కవున్సిలర్ బాబు ఛైర్మన్ గారి పార్టీలో జేరిపోయార్లే. అందుకని ఛైర్మన్ గారు పార్టీ ఇస్తూ కొత్త సరుకుని చూడమంటే వూరంతా తిరిగాను కాని, లాభం లేకపోయింది."

"ఏటీ? నిన్నటి దాకా ఛైర్మన్నుగోర్ని తిట్టిన కవున్సిలరు బాబు ఇయ్యాల ఆరితో సేతులు కలిపేసినారా?" బుగ్గలు నొక్కుకుంటూ అడిగింది నాంచారి.

"అవునే. ఒంజి ఒకడ్నే నమ్ముకుంటదేమో గాని, ఈ నాయకులు ఒకే పార్టీనే నమ్ముకునుండరు. సిగ్గులూ ఎగ్గులూ ఒదిలేసి వోళ్ళు ఆళ్ళకి ఇదేటి గాని. . ." అంటూ ఏదో అనబోయిన వాడల్లా మరేదో గుర్తు రావడంతో అలివేలు వంక ఆశగా చూశాడు జోగులు.

ఆమె బెదిరిపోయి మూలకు జరిగి మరీ కుంచించుకు పోతూ కూర్చుంది.

జోగులు చూపుల్లో కదలాడుతూన్న భావాల్ని పసిగట్టిన నాంచారి అగ్గిమీద గుగ్గిలంలా లేచింది. "ఏంట్రా ఆ సూపూ, నువ్వూనూ, ఎదవనాయాలా! ఆ పిల్లని సావులు సొంత కూతుర్లా సూసుకుంటు న్నాడ్రా. ఆ పిల్లని ఎదవ సూపులతో సూస్తే వాడి మసైపోతావురా—ఏమనుకున్నావో? బంగారం లాంటి పిల్ల బతుకు అన్యాయం సెయ్యాలని సూసినోళ్ళకి పుట్టగతు లుండవురా. . ."

ఆమె మాటలకు సింహాచలం ఉలిక్కిపడి, "నిజమే!" అన్నట్టు జోగుల్ని చూసి అన్నాడు: "నిజమేరా, జోగులూ. మనం ఎసువంటోళ్ళమైనా మరీ ఎధవనా కొడుకులం కాదురా. సావులు ఆ పిల్ల పేణాలు కాపాడాడు. మనం సేమంగా ఇంటికి అంపింత లేవేంట్రా. మన కెలాగూ పెళ్ళాం బిడ్డా, అక్కా చెల్లీ లేరు. ఈ పిల్లనే మన చెల్లి అనుకుని అంపిద్దాం రా."

తనకా పాపపు ఆలోచన వచ్చినందుకు సిగ్గుతో కుంగిపోయాడు జోగులు. తనను తాను తిట్టుకుంటూ తల వంచుకుని కూర్చున్నాడు.

''అయిందేదో అయింది కానీ, ఈ సంగతు లేం పావులికి చెప్పక, వాంచారీ. దేవుళ్లాటి పావులు బాధపడిపోతాడు. పావులు బాధ పడితే మనం బాధ పడ్డట్టే. నా నలా ఎళ్ళి ఓ రౌండ్ కొట్టొస్తాను. ఏమైనా దొరికితే ఈ రేత్రి బండికే తీసికెళ్ళి అళ్ళింటికాడ అప్పగించే సొద్దాం. ఏంరా, జోగులూ?''

తల వూపాడు జోగులు.

వాంచారి నూతి కళ్ళలో మెరుపు వెలిగింది.

అలివేలు గుండెలో కృతజ్ఞతాభావం ప్రతిక్షణం ఊంత అయింది.

''గపూర్ కంపినీ వోళ్ళు మూపు పడ్డీకుండా నువ్వే సూడాల్రా!'' జోగులుతో చెప్పి తల వేసుకుంటూ హుషారుగా బయటికి నడిచాడు సింహాచలం.

అతడికి ఈ వేళ చాలా సంతోషంగా ఉంది. తను నీతిమంతుడు కాదు. అసలు తన బ్రతుకే ఒక బ్రతుకు కాదు. అయితేనేం? ఒక ఆడకూతురుకి ఉడతసాయం చెయ్యబోతున్నాడు. వూబిలో కూరుకు పోబోతున్న ఒక రత్నాన్ని కాపాడబోతున్నాడు!

''ఒరేయ్, సిహాచలం! హమ్మయ్య! దొరికేవా? నీ కోసమే చూస్తున్నార మధ్యాహ్నం మంచీ'' అన్న హెడ్‌కానిస్టేబుల్ మాటలకు గతుక్కుమన్నాడు. ఆ పైన నవ్వు ముఖానికి పులుముకుంటూ, ''ఏంటి, ఏడ్డుగారూ?'' అన్నాడు.

''నీతో పనిబడిందిరా. పద, స్టేషన్‌కి.''

''టేషన్ కెందుకండి ఇప్పుడూ?'' గాభరాగా అడ్డాడు.

''ఒక చిక్కొచ్చి పడిందిరా, బాబూ. తాసిల్దారుగారి భార్య ఏదో పేరంటానికి కెళ్తే నాలు క్కాసుల బంగారం పోయిందిట. ఎంత ఆచూకీ తీసినా అసలు దొంగ దొరకలేదు. ఆయనేమో ఫోను మీద ఫోను కొడుతున్నాడు. మా డిపార్ట్‌మెంట్‌ని తెగ తిట్టి పోసేస్తున్నాడు. దొంగని పట్టుకున్నా వాడెప్పి బంగారం ఇస్తే గాని వూరుకునేట్టు లేడు మొగుడు. బంగారు నగల కొట్లో అమ్మేశానని నువ్వో చిన్న అబద్ధం ఆడితే వాళ్ళ గోళ్ళూడ గొట్టి వసూలు చేసి వస్తువుని కరిగించేశారంటూ బంగారాన్ని తాసిల్దారుగారికి అప్ప జెప్పేస్తాం. నీకు ఎక్కువ రోజులు శిక్ష పడనివ్వంలే.''

''అయ్య బాబోయ్! విన్నగాక మొన్నేనండి

## అ-సమానం

ఆడవారు ఎన్నటికీ మగవారితో సమానం కారు, కాలేదు. అయితే, మగ వారి కన్న పైచేయిగా నైనా ఉంటారు; లేదా అణగి మణగి, క్రిందగా నైనా ఉంటారు

—బ్రుయేరే

జెయిల్నుం చొచ్చేను!'' ఏడుపు ముఖం పెట్టి అన్నాడు సింహాచలం.

''ఫర్లేదు', నడవరా.''

''అదికాదు, ఏడ్డుగారూ. . .''

''ఇంకేం చెప్పొద్దు. నడు, నడు.''

నడవకతప్పలేదు ఏడుస్తూనేఅయినా సింహాచలానికి.

* * *

పడమటి కొండల మాటున సూర్యుణ్ణి ఎవరో హత్య చేశారు. పశ్చిమాద్రి నిండా ఎర్రని రక్తం.

తమ మేడ పై అంతస్తు బాల్కనీలో సిగరెట్టు కాలుస్తూ పచార్లు చేస్తున్నారు రామయ్య నాయుడుగారు. రెండు గంటల క్రితం స్వాములుతో ఉంటూన్న అలివేలును చూశారు. అప్పట్నుంచీ ఆయన మనస్సు ఆమె రూపం చుట్టూనే తిరుగుతూంది.

ఆ రోడ్డునే వెళుతూన్న జోగులు ఆయన దృష్టిలో పడ్డాడు. అర క్షణంకూడా తటపటాయించకుండా చప్పట్లు కొట్టి పిలిచారు. చేతులు నలుపుకుంటూ నిలబడ్డ జోగుల్ని—''మీతో ఉంటూన్న ఆ పిల్ల ఎవర్రా? ఎక్కడ్నుంచి కొట్టుకొచ్చారేంటి? ఎర్ర గుర్రంలా బాగుంది'' అనడిగారు.

తల గోక్కున్నాడు జోగులు.

''పోన్లే. అదంతా నా కనవసరం కానీ, ఎంతిస్తమంటావు, చెప్పు?''

''అబ్బే! ఆ అమ్మాయి...'' ఇబ్బందిగా చూశాడు.

''ముందు రేటు చెప్పు.''

''ఆమె. . . కొత్త. . .''

''అందుకే నా క్కావాలి. రెండొంద లిస్తాను, ఆ పిల్లని తీసుకొచ్చి నా కప్పచెబితే. ఇలాటి బేరం నీకు జన్మలో దొరకదు. సరేనా? ఇదిగో, ఎడ్వాన్సు.'' ఏది కాగితాలో అయిదు ఇచ్చారు. అయిష్టంగానే తీసుకున్నాడు జోగులు.

కులాసాగా నవ్వుకుని, ''ఈ రాత్రికే తీసుకు రావాలి'' అన్నారు.

తల వూపి బయటికి వచ్చేశాడు.

మెదడుని తినేస్తూన్న ఆలోచనలు!

తనెన్నాళ్ళిలా బ్రోకర్‌గా అయిదుకూ, పదికీ కక్కుర్తి పడుతూ, ఇల్లూ వాకిలీ లేకుండా అక్కడా ఇక్కడా దొర్లుతూంటాడు? ఆ రెండు వందలూ ఉంటే మరోక వూరెళ్ళి ఏ చిన్న పోడాకొట్టో పెట్టుకుని మెల్లగా పెంచుకుని, ఆనక పెళ్ళి చేసుకుని హాయిగా. . . కాని, చెల్లెల్లాంటి అలివేల్ని ఎలా—ఎలా ఆయన కప్పజెప్పగలడు? వాంచారీ, సింహాచలం అసహ్యించుకోరూ? స్వాములుకి మళ్ళీ తన ముఖం చూపగలడా?

రెండు విరుద్ధ భావాల ఘోర సంఘర్షణ!

తల విదిలించి తిన్నగా సర్కారు వారి సారా దుకాణాని కెళ్ళి, తాగగలిగినంత తాగేశాడు. ఎంతో హాయిగా, తేలిగ్గా, ప్రశాంతంగా అనిపించింది. తూలుతూ గుడిసె కెళ్ళాడు. గుడిసెలో అడుగు పెడుతూంటే జోగులి కాళ్ళు తడబడ్డాయి.

''ఏంటి, జోగులూ! పీక మొయ్యా తాగేసినావ్?'' వాంచారి అంది పడుకునే.

''నోర్మూయ్యే, ముండా!''

''ఇయాల జోగులు గారు కొత్త రకంగున్నాడు.'' గొణుక్కుంటూ పడుకుం దామె.

గోడకు జేరబడి కూర్చుని అందర్నీ పరిశీలనగా చూశాడు. వాంచారీ, అలివేలూ ఒక పక్క పడుకున్నారు. స్వాములు ఇంకో మూల పడుకున్నాడు. వీళ్ళ మధ్య నుంచి అలివేలును తీసుకెళ్ళడం ఎలాగో బోధ పడలేదు.

ఇంతలో స్వాములు లేచి ఒంటేలి క్కాబోలు బయటికి వెళ్ళాడు. జోగులు బుర్ర చురుగ్గా పని చేసింది. గబుక్కున వెళ్ళి అలివేలుని లేపి, ''త్వరగా లేవే. అళ్ళు—గపూర్ కంపినీ వోళ్ళొచ్చేత్తన్నారు'' అన్నాడు.

అలివేలూ, వాంచారీ భయంతో వణికిపోతూ లేచి కూర్చున్నారు.

''ఓలమ్మో! ఇప్పుడేటి సెయ్యడంరా, దేవుడో!'' అని వాంచారి అంటూంటే, ''ష్! నోర్మూయ్యే. దీన్ని తీసుకెళ్ళి దాసేత్తా. రాయే'' అంటూ అలివేలు చెయ్యి పట్టుకుని లాక్కుంటూ తీసుకువెళ్ళాడు జోగులు రోడ్డు మీదికి.

లోపలికి రాబోతూన్న స్వాములు వాళ్ళను చూసి—''రేయ్, జోగులూ! దాన్ని తీసుకెళ్తన్నావేంట్రా?'' అంటూ వెంటబడ్డాడు.

అలివేలుకు అనుమానం వచ్చి గింజుకో బోతూంటే, ''రావే'' అంటూ బలవంతంగా లాక్కుపోసాగాడు జోగులు. స్వాములు వెళ్ళి జోగులుకు అడ్డం పడ్డాడు. అలివేల్ని వదలకుండానే స్వాముల్ని కొట్టసాగాడు జోగులు. బయటికి వచ్చిన వాంచారి కళ్ళ ముందు జరుగుతూన్న ఘోరాన్ని చూసి ఏడుస్తూ కేకలు పెట్టసాగింది.

తమ మేడ గేటు ముందు అసహనంగా నిలబడి ఉన్న రామయ్య నాయుడుగారు వాంచారి కేకలకు ఉలిక్కిపడి పరుగున వాళ్ళ దగ్గరికి వచ్చి, స్వాముల్ని ఒక తన్ను తన్నారు. అతడాయన కాలును గట్టిగా పట్టేసుకోవడంతో అటూ ఇటూ చూసిన ఆయన దృష్టిలో పక్కనే ఉన్న గాంధీ విగ్రహానికి అమర్చిన కర్ర కనుపించింది. ఒక్క ఉదుట వెళ్ళి, ఆ కర్ర లాగి స్వాములు తల మీద బలంగా బాది, కేకలు పెడుతూన్న వాంచారి మీదికి కర్ర విసిరేశారు.

తల పగలగా—''అమ్మా!'' అంటూ స్వాములు కూలబడిపోయాడు.

ఈలోగా తాగి వున్న జోగుల్ని కరిచి, తోసేసి చీకట్లోకి అలివేలు పారిపోవడంతో ఆమె వెంట పడ్డారు రామయ్య నాయుడుగారు.

స్వాములు రక్తం చింది గాంధీగారి కంటిని కప్పేసిందేమో—గాంధీగారికి ఆ ఘోరం చూడవలసిన అగత్యం తప్పింది. *

ఉచితం! ఉచితం!!

## తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారమునకై నివాత్ర మా ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు

BHARAT AYURVEDASHRAM
P.O. Katri Sarai (GAYA)